దిన పత్రిక
తొలి సమయం



## వసతి గృహాల పనితీరును మెరుగుపరచడంలో, విద్యా ప్రమాణాలను పెంచడంలో అధికారులు శ్రద్ధ వహించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

తొలిసమయం మహబూబాబాద్, ఏప్రిల్22

99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం కేసముద్రం మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని టి జి టి డబ్ల్యూ యు ఆర్ జె సి (బాలికల) కళాశాల, కేజీబీవీ (కేజీబీవీ) మహమూద్‌పట్నం అదనపు కలెక్టర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యత మరియు విద్యా బోధనను పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, రికార్డులు మరియు హాజరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హాస్టళ్లలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం మరియు విద్యుత్ సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వంటశాలలను శుభ్రంగా ఉంచుకోవాలని



సూచించారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి మరమ్మతు పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాల పనితీరును మెరుగుపరచడంలో, విద్యా ప్రమాణాలను పెంచడం అధికారుల యొక్క కర్తవ్యం అని అన్నారు.

## కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమీషన్ నివేదికపై హైకోర్టు తీర్పు హర్షణీయం



తొలి సమయం, వనపర్తి ఏప్రిల్ 22

హైకోర్టు తీర్పుతోనైనా కాంగ్రెస్ కక్షపూరిత విధానాలను మార్చుకొని బుద్ధి తెచ్చు కోవాలి. తెలంగాణ జీవధార కాళేశ్వరం మీద నిందలు మోపి బీఆర్ఎస్ , కేసీఆర్ ప్రతిష్ఠ దెబ్బ తీసేందుకు కాంగ్రెస్, బీజేపీ వాడుకు న్నాయి. రెండున్నరేళ్లు మరమ్మతులు చేపట్టకుండా అడ్డుకున్నారుచివరకు గత్యంతరం లేక మరమ్మతులు చేపడుతున్నారు కాళేశ్వరం విషయంలో కేసీఆర్ మీద చేసిన ఆరోపణలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి క్షమాపణలు చెప్పాలి పీసీ ఘోష్ కమీషన్ రిపోర్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి